- గర్భగుడికి చేరిన రామ్‌లల్లా విగ్రహం
- రూ. 63,000 దిగువకు బంగారం ధర
- నేను చేసిన పెద్ద తప్పు అదే: సమంత
- పెండ్లి కాని కూతురికి మనోవర్తి హక్కు
- క్లాస్ వింటుండగా విద్యార్థికి గుండెపోటు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




కొత్త శిఖరాలకు ఏవియేషన్

జోరు మీదున్న దేశీయ విమానయాన సంస్థలు

బోయింగ్, ఎయిర్‌బస్‌లకు భారీగా గిరాకీ

గడిచిన ఏడాది కాలంలో 1,120 కొత్త ప్లేన్లకు ఆర్డర్లు

› 10


శుక్రవారం FRIDAY 19.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 204 ‖ వెల (Price) రూ.6.50 | నవమి


శుక్రవారం, సూర్యోదయం: 6-50, సూర్యాస్తమయం: 6-04. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 7-53 వరకు. నక్షత్రం: భరణి రాత్రి 2-51 వరకు. వర్జ్యం: పగలు 12-31 నుంచి పగలు 2-07 వరకు. రాహుకాలం: ఉదయం 11-02 నుంచి పగలు 12-26 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-05 నుంచి ఉదయం 9-49 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-49 నుంచి పగలు 1-33 వరకు. అమృతకాలం: రాత్రి 10-03 నుంచి రాత్రి 11-39 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




దావోస్‌లో బుధవారం గౌతమ్ అదానీతో చర్చలు జరుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## రేవంత్ చెలగాటం హైకమాండ్‌కు ప్రాణసంకటం

- అదానీతో రేవంత్ దోస్తానాపై దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్ పార్టీ
- జాతీయస్థాయిలో విమర్శలు.. తెలంగాణలో చెట్టపట్టాల్
- మీడియా ప్రశ్నలకు జవాబు చెప్పలేని స్థితిలో అధిష్ఠానం
- పార్టీ పెద్దల అసహాయ స్థితిపై సోషల్ మీడియాలో పోస్టులు వైరల్

› 2



తెలంగాణభవన్‌లో బుధవారం బీఆర్‌ఎస్ శాసనమండలి సభ్యులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# అదానీతో కాంగ్రెస్ దొంగాట

## ఢిల్లీలో రాహుల్ విమర్శలు.. దావోస్‌లో రేవంత్ ఆలింగనాలు: కేటీఆర్

- బీజేపీ ఆదేశంతో రేవంత్‌రెడ్డి ఒప్పందాలు
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు
- కాంగ్రెస్ రాకతో రైతులు మళ్లీ క్యూలైన్లలో..
- ఆరునెలల్లో సర్కారుపై ప్రజల తిరుగుబాటు
- మాఫీ ఒకేసారని.. ఇప్పుడు దశలవారీగానా?
- కష్టపడి పనిచేద్దాం.. లోక్‌సభను గెలుద్దాం
- పాలమూరు లోక్‌సభ నియోజకవర్గ సమీక్షలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ముందు అదానీ దొంగ అని విమర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి, దావోస్‌లో అదానీతో అలయ్ బలయ్ చేసుకుంటున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కే తారకరామారావు విమర్శించారు. కాంగ్రెస్ అవకాశవాద, దిగజారుడు రాజకీయాలకు ఇదే నిదర్శమని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అదానీతో కొట్లాడుతూ ఇక్కడ మాత్రం ఆయనతో కలిసి ఎందుకు పనిచేస్తున్నదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలో లేనప్పుడు అదానీ దేశానికి శత్రువు అని పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అదే అదానీతో చెట్టాపట్టా లేసుకొని తిరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీజేపీ ఆదేశాల మేరకే అదానీతో సీఎం రేవంత్ కలిసి పని చేస్తున్నారని ఆరోపించారు. అదానీపట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరి › 2వ పేజీలో

## త్వరలో ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ

- ఆ సమావేశంలోనే మండలి నేత ఎన్నిక
- గ్రామస్థాయి నుంచి పార్టీ పునర్నిర్మాణం
- లోక్‌సభ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు కీలకం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

› 2

## రాష్ట్రాలకిచ్చే నిధుల్లో కోత పెట్టండి

- 2014లో ఫైనాన్స్ కమిషన్‌పై మోదీ ఒత్తిళ్లు
- కుదరదని తేల్చిచెప్పిన అప్పటి చైర్మన్ వైవీ రెడ్డి
- తర్వాత పార్లమెంట్‌లో మాటమార్చిన ప్రధాని
- పన్నుల్లో రాష్ట్రాలవాటాను స్వాగతిస్తున్నట్టు వెల్లడి
- 'ది రిపోర్టర్స్ కలెక్టివ్-అల్ జజీరా'లో కథనం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): కేంద్రం, రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం ఉంటేనే సమాఖ్య స్ఫూర్తి వర్ధిల్లుతుందని తరుచూ వల్లెవేసే ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాల హక్కులను కాలరాయాలనుకొన్నారా? రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు కుట్ర చేశారా? జర్నలిస్టుల సమాఖ్య వేదిక 'ది రిపోర్టర్స్ కలెక్టివ్' సౌజన్యంతో 'అల్‌జజీరా' వెబ్‌పోర్టల్ తాజాగా ప్రచురించిన కథనం ఇవే అనుమానాలకు తావిస్తున్నది. పన్నుల ద్వారా కేంద్రప్రభుత్వానికి వచ్చే నిధుల్లో రాష్ట్రాల వాటాను తగ్గించాలంటూ ప్రధాని మోదీ.. ఫైనాన్స్ కమిషన్‌పై ఒత్తిళ్లు తీసుకొచ్చారని 'అల్‌జజీరా' పేర్కొంది. రాష్ట్రాల వాటాను 33 శాతానికి పరిమితం చేయాలని ఆయన సూచించినట్టు వెల్లడించింది. 2014లో ప్రధానిగా పగ్గాలు చేపట్టిన వెంటనే మోదీ రహస్యంగా ఈ పని చేశారని పత్రిక వివరించింది. అయితే, ఫైనాన్స్ కమిషన్‌కు అప్పుడు చైర్మన్‌గా వ్యవహరించిన వైవీ రెడ్డి మోదీ ప్రతిపాదనను తిరస్కరించారని తెలిపింది. ఈ విషయాన్ని నీతిఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యమ్ కిందటేడాది జరిగిన ఓ సదస్సులో వెల్లడించినట్టు పత్రిక వివరించింది.



### పార్లమెంట్‌లో మాటమార్చిన ప్రధాని

2015 ఫిబ్రవరిలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరిగాయి. కేంద్రప్రభుత్వ పన్ను రాబడుల్లో రాష్ట్రాలకు ఇస్తున్న 32 శాతం వాటాను 42 శాతానికి పెంచాలంటూ 14వ ఫైనాన్స్ కమిషన్ ఈ సమావేశాల్లో సిఫారసు చేసింది. దీంతో వెంటనే స్పందించిన ప్రధాని మోదీ.. కమిషన్ సిఫారసులను స్వాగతిస్తున్నట్టు మాటమార్చేశారని పత్రిక వెల్లడించింది. చైర్మన్‌తో జరిపిన రహస్య సంభాషణలో రాష్ట్రాల వాటాను 33 శాతానికి పరిమితం చేయాలన్న మోదీ.. బహిరంగంగా మాత్రం 42 శాతం వాటాకు సమ్మతిస్తున్నట్టు ప్రకటించారని › 8వ పేజీలో



## ప్రిస్క్రిప్షన్ ఉంటేనే యాంటిబయాటిక్స్

వాటిని ఎందుకు ప్రిస్క్రైబ్ చేస్తున్నారో వైద్యులు మందుల చీటీలో రాయాలి

యాంటిబయాటిక్స్‌పై కేంద్రం నిబంధనలు

న్యూఢిల్లీ, జనవరి 18: దేశంలో యాంటి బయాటిక్స్ దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. వైద్యుల ప్రిస్క్రిప్షన్ (మందుల చీటీ) లేకుండా ఇకపై ఎవరికీ యాంటిబయాటిక్స్ ఇవ్వొద్దని ఫార్మాసిస్ట్ అసోసియేషన్లకు కఠిన నిబంధనలు జారీ చేసింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్‌ఎస్) ఫార్మాసిస్టులకు 'అత్యవసర అభ్యర్థన' పేరుతో లేఖ రాసింది. అందులో అర్హత ఉన్న వైద్యుల సిఫార్సు మేరకే యాంటిబయాటిక్స్ ఇవ్వాలని స్పష్టం చేసింది. షెడ్యూల్ హెచ్, హెచ్1 నిబంధనలు పాటించాలని, సరైన ప్రిస్క్రిప్షన్ ఉంటేనే › 8వ పేజీలో

## 16 ఏండ్ల లోపు వారిని చేర్చుకోవద్దు!

- ఫలితాలపై మోసపూరిత ప్రకటనలు చేయొద్దు
- కోచింగ్ సెంటర్లకు కేంద్రం నూతన మార్గదర్శకాలు
- ర్యాంకుల కోసం ఒత్తిడి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- సిబ్బంది తప్పనిసరిగా డిగ్రీ పాసై ఉండాలని ఆదేశం

› 7

### జనన ధ్రువీకరణకు ఆధార్ చెల్లదు

- ఈపీఎఫ్‌వో కీలక నిర్ణయం
- అది ప్రాథమిక గుర్తింపు మాత్రమేనని స్పష్టీకరణ

› 7



### బాబాయ్ X అబ్బాయ్!

- నందమూరి కుటుంబంలో మళ్లీ బయటపడిన విభేదాలు
- ఎన్టీఆర్ ఘాట్ వద్ద తారక్ ఫ్లెక్సీల తొలగింపు
- బాలయ్య పనేనంటున్న జూనియర్ ఫ్యాన్స్ తిరిగి ఫ్లెక్సీల ఏర్పాటు


› 3



### ఒక్క నెలలోనే 22.51 లక్షలు

- డిసెంబర్‌లో రికార్డు స్థాయి విమాన ప్రయాణికులు
- అరుదైన ఘనత సాధించిన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్
- దేశంలోని ఎయిర్‌పోర్టుల్లో రెండో స్థానం: జీఎమ్మార్

› 3





## గుజరాత్‌లో పడవ బోల్తా 14 మంది దుర్మరణం

మృతుల్లో 12 మంది విద్యార్థులు

- విషాదయాత్రగా మారిన విహారయాత్ర.. వడోదరలో ఘటన
- పరిమితికి మించి ఎక్కడం వల్లే ప్రమాదం.. ఇద్దరి అరెస్టు

వడోదర, జనవరి 18: విద్యార్థుల విహార యాత్ర విషాద యాత్రగా మారింది. గుజరాత్‌లో పడవ బోల్తాపడిన దుర్ఘటనలో 14 మంది మృతి చెందారు. వీరిలో 12 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు ఉన్నారు. 20 మందిని రక్షించారు. వడోదర పాణిగేట్‌లోని న్యూ సన్‌రైజ్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు, టీచర్లు విహార యాత్రలో భాగంగా నగర శివారులోని హరిణి లేక్ వద్దకు గురువారం సాయంత్రం › 7వ పేజీలో

## అందరికీ ₹12,000 కుదరదు!

- ప్రత్యామ్నాయంగా ఏం చేస్తే బాగుంటుందో మీరే చెప్పండి
- మరోసారి సమావేశమవుదాం
- ఆటో సంఘాలతో చర్చలో పొన్నం
- సుదీర్ఘ భేటీలో దొరకని పరిష్కారం
- కాంగ్రెస్ అనుబంధ సంఘాలతోనే మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలు
- టీఏటీయూకు అందని ఆహ్వానం

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 18 (నమస్తే తెలంగాణ): ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లు.. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చల తర్వాత మరింత నిరాశలోకి వెళ్లారు. దాదాపు నలభై రోజులుగా తాము ఎదుర్కొంటున్న సమస్యకు › 5వ పేజీలో

## తెలంగాణ జలవిద్యుత్తుకు కేఆర్‌ఎంబీ గండం!

కృష్ణా బోర్డు పరిధిలోకి శ్రీశైలం, సాగర్ జలవిద్యుత్తు కేంద్రాలు

- కాంగ్రెస్, బీజేపీ దోస్తానా ఫలితం
- ఏటా 5000 మిలియన్ యూనిట్ల జలవిద్యుత్తును కోల్పోనున్న రాష్ట్రం
- సంవత్సరానికి 1500 కోట్ల నష్టం
- పొంచి ఉన్న గ్రిడ్ వైఫల్యం ముప్పు
- తొమ్మిదేండ్లు ప్రాజెక్టులను కంటికి రెప్పలా కాపాడిన కేసీఆర్ సర్కారు
- ఎంత ఒత్తిడి తెచ్చినా.. కేంద్రం, కృష్ణాబోర్డు పెత్తనానికి ససేమిరా



హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): అంతా అయిపోతున్నది.. ఇప్పటి వరకు తెలంగాణ అవసరాలకు అండగా ఉన్న జల విద్యుత్తు కేంద్రాలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లబోతున్నాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్‌తో పాటు నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ పవర్‌హౌజ్ కూడా కృష్ణా బోర్డు అజమాయిషీకి చేరనున్నాయి. రాష్ట్రంలో విద్యుత్తు వ్యవస్థలను కాపాడుకుంటూ, బలోపేతం చేయటంపై గత ప్రభుత్వం దృష్టిసారిస్తే, కొత్తగా › 11వ పేజీలో

## ఇరాన్‌పై పాక్ ప్రతీకార దాడి

- బెలూచ్‌లో ఇరాన్ దాడులకు ప్రతిగా సియెస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై బాంబులు
- నలుగురు పిల్లలు సహా 9 మంది మృతి.. పశ్చిమాసియాలో పతాకస్థాయికి ఉద్రిక్తత

› 7

